రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 31, 2014

# కాంగ్రెస్ లో పిరికిదనం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

ఎన్నికలు దగర పడుతున్నాయి, దానితో కాంగ్రెస్ పార్టీలో పిరికిదనం ఇంకా బాగా కనబడుతున్నది. కాంగ్రెస్ పార్టీని ధైర్యంగా పోరాడేందుకు సిద్ధం చేయడం పోయి, ప్రతి ఒక్కరూ వారి సొంత పరిస్తితులను గురించే తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

అమేథి కాంగ్రెస్ పార్టీ యెక్క కోటలా ఉండేది. అది రాహుల్ గాంధి గారి నియోజక వర్గం. రాహుల్ గాంధికి వ్యతిరేకముగా అమేథి రాజు గారు సంజయ్ సింగ్ పోటీ చేయబోతున్నారంటేనే కాంగ్రెస్ పార్టీ యెక్క తెరమాటు ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధికి వణుకు పుడుతున్నది. అమేథి రాజు గారిని అస్సాము నుండి రాజ్య సభలోకి పంపవలసి వచ్చింది. అమేథి నియోజక వర్గాన్ని భద్రంగా చేసేందుకు దాని చుట్టూ నిప్పు కంచెను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. అంతేగాక, ఎస్.పి. గానీ, బి.ఎస్.పి. గానీ ఇప్పుడున్న ఎం.పి.పై అల్పసంఖ్యాకుల అభ్యర్ధిని పోటీకి దింపకుండా చూసేందుకు వారితో లావాదేవీలు జరుగుతున్నాయి. అలా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తన పిరికితనాన్ని ప్రదర్శించడమే కాకుండా, అస్సాములో ఆ పార్టీ యెక్క ఫలితాలను చాలావరకు విస్సిన్నం చేసాయి. ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ-కాశ్మీరులలో ఈ విషయంలో చాలా పట్టింపు ఉన్నది, వారు వారి రాష్ట్ర అభ్యర్దులనే పార్లమెంటుకు ఎన్నుకోవాలనుకొంటారు.

హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్ గర్ కు సంబంధించిన కొందరు నాయకులు, ఎవరైతే రాబోవు ఎన్నికల్లో ఆ పార్టీ ప్రచార సారధులుగా ఉండాల్సి ఉన్నదో వారు, ఎగువ సభకు నామినేషన్లు కోరుతున్నారు.

మిత్ర పక్షాల పరిస్తితి కూడా మరోలా లేదు. త్రినమూల్ కాంగ్రెస్, డి.ఎం.కే., టి.ఆర్.ఎస్. లాంటి పెద్ద మిత్ర పక్షాలు ఇప్పటికే యు.పి.ఎ. నుండి దూరం అయ్యాయి. ఇప్పుడున్న మిత్ర పక్షాల్లో ముఖ్యమైనవి ఎన్.సి.పి., నేషనల్ కాన్ఫరెన్సు పార్టీలు. ఎన్.సి.పి. రోజుకొక సూచననిస్తూ వివిధ ధోరణులను ప్రదర్శిస్తూ ఉన్నది. 2002 గుజరాత్ కల్లోలాల విషయంలో వారి నాయకుల వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ పందాకు విరుద్ధంగా ఉన్నాయి.

కేంద్రంలో ఉన్న పార్టీతో పొత్తు అనేది తమకు కాశ్మీరు లోయలో త్మ్ముకు చుక్కేదురవుతుందని నేషనల్ కాన్ఫరెన్సు తెలుసుకొన్నది. అందువలన అది తెగాతెంపులకు సిద్ధంగా ఉన్నది.

ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీ యెక్క ఒక్క రాష్ట్ర శాఖకు కూడా కేంద్ర నాయకత్వాన్ని ఎదిరించే ధైర్యం లేదు. ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్య మంత్రి నాయకత్వంలో ఎక్కువ మంది నాయకులు తెలంగాణాపై కాంగ్రెస్ నాయకత్వం యెక్క పంథాను వ్యతిరేకిస్తున్నారు. రాబోయేది ఏమిటంటే, రాజ్య సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో అడ్డదిడ్డంగా ఓట్లు పడబోతున్నాయి. వీటన్నింటి వలన, కాంగ్రెస్ పార్టీని 2004, 2009 ఎన్నికల్లో రెండు సార్లూ అతి పెద్ద సంఖ్యలో గెలిపించిన రాష్ట్రంలో పార్టీ చీలికను ఎదుర్కొంటున్నది.

చివరుకి నా స్నేహితుడు కేంద్ర ఆర్థిక మంత్రిగా వ్యవహరిస్తున్న శ్రీ పి. చిదంబరం నార్త్ బ్లాకు తరువాత జీవన సరళి ప్రణాళికను ఇప్పుడే మొదలెట్టారని తెలుస్తున్నది. ఆయన అతి సమర్థుడైన న్యాయవాది. అలా పార్లమెంటుకు జరిగే నష్టం, సుప్రీం కోర్టుకు లాభసాటి అవుతుంది. ఆయన ప్రతిపక్షాలపై చేస్తున్న వ్యాఖ్యలు, వేస్తున్న ప్రశ్నలు చూస్తుంటే, ఆయన పత్రికల్లో శీర్షిక వ్రాసేందుకు తయారవుతున్నట్టు కనబదుతున్నది. ఆయన శీర్షిక చదవడానికి ఇంపుగా ఉంటుందని భావిస్తాను.

*****